01-05-2025
గురువారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 218 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



## జూలై 13 నుంచి బోనాలు

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 30:**

తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భావించే ఆషాఢమాస బోనాలు జూన్ 26వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. అదే రోజు గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలిబోనం రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్పించనున్నారు. జులై 13న సికింద్రాబాద్ మహంకాళి (లష్కర్), అదే నెల 20న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాలు జరగనున్నాయి.ఈ మేరకు అధికారులు ప్రకటన విడుదల చేశారు.నెలరోజుల పాటు జరగనున్న బోనాల ఉత్సవాలు..జూన్ 26న ప్రారంభం అయ్యి.. జూలై 24 న ముగుస్తాయని దేవదాయ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 26న గోల్కొండ అమ్మవారికి మొదటి పూజతో ఆషాఢ బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. రెండవ పూజ జూన్ 29న, మూడవ పూజ జూలై 3న , నాల్గవ పూజ అదే నెల అనగా జూలై 6న , 5వ పూజ జూలై 10వ తేదీన, 6వ పూజ 13న, ఏడవ పూజ 17న, ఎనిమిదో పూజ 20వ తేదీన జరగనున్నాయి. చివరగా జూలై 24న 9వ పూజ తరువాత బోనాల ఉత్సవాలు ముగుస్తాయి.బోనాల పండుగ 19వ శతాబ్దంలో అనగా 1813 ప్రాంతంలో హైదరాబాద్ రాష్ట్రంలో ప్రారంభమైందని నమ్ముతారు. ఒక కథనం ప్రకారం, హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఒకసారి తీవ్రమైన ప్లేగు వ్యాధి వ్యాపించింది. అప్పుడు ఉజ్జయినిలో ఉన్న హైదరాబాద్ సైనిక దళం మహాకాళి అమ్మవారిని తమ ప్రజలను కాపాడమని ప్రార్థించింది. ఒకవేళ ప్లేగు తగ్గిపోతే హైదరాబాద్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని మొక్కుకున్నారు. ప్రజల నమ్మకం ప్రకారం, ప్లేగు వ్యాధి తగ్గిపోయింది, ఆ తరువాత సైనికులు తిరిగి వచ్చి వారు ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారి విగ్రహాన్ని స్థాపించారు. అప్పటి నుండి బోనాలు జరుపుకోవడం ఒక సంప్రదాయంగా మారింది.



# ఈ సారి కూడా బాలికలదే పైచేయి

## తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదల

- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి
- గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత
- బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత
- 99.29 శాతంతో ప్రథమ స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా
- 73.97 శాతంతో చివరి స్థానంలో వికారాబాద్ జిల్లా

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 30 :**

తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదల య్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి

...మిగతాది 2 లో

## దోస్త్.. కు అంతా సిద్ధం




**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 30:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లో 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదు. ఇంటర్ ఫలితాలు వచ్చి వారం రోజులు గడుస్తున్నా దోస్త్ షెడ్యూల్‌పై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలపై సందిగ్ధత నెలకొంది. సాధారణంగా ఇంటర్ ఫలితాలు వెలువడిన మరుసటి రోజే డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్ షెడ్యూల్ జారీ చేసేవారు. ఈసారి ఫలితాలు వచ్చి వారం రోజులైనా నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడుతుందో ఉన్నత విద్యామండలి చెప్పలేకపోతుంది. ఈసారి రెండు

...మిగతాది 2 లో

## మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి



- సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి
- ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలీకాన్ఫరెన్స్
- క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశం
- గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు, క్షతగాత్రులకు రూ. 3 లక్షల సాయం
- మృతుల కుటుంబాల్లో ఒకరికి దేవాదాయ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ముఖ్యమంత్రి

...మిగతాది 2 లో

## దేశవ్యాప్తంగా కులగణన..

- కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



**జయభేరి, న్యూఢిల్లీ ఏప్రిల్ 30:**

కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన చేపట్టింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కొన్ని నెలలుగా డిమాండ్ చేస్తున్నారు. అయితే తొలుత కేంద్రం ఇందుకు సుముఖత చూపకపోవడంతో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఈ సర్వే నిర్వహించాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు. దీంతో తెలంగాణలో తొలిసారిగా కులగణన సర్వే జరిగింది. తాజాగా బుధవారం జరిగిన కేబినేట్ సమావేశంలో కులగణన చేయాలని కేంద్రం నిర్ణయించింది. జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు.



## రేపు అమరావతికి ప్రధాని మోడీ

- లక్ష కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 30 :**

భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఏపీ పర్యటనకు రానున్నారు. ఎల్లుండి అమరావతికి రానున్న ప్రధాని మోదీ పలు అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపన చేయనున్నారు. అందుకు సంబంధిన వివరాలు ఇలా ఉన్నాయి. అమరావతి పునఃప్రారంభ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దాదాపు రూ.49,040 కోట్ల అమరావతి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేయనున్నాని అధికారులు తెలిపారు. ఏపీలో శాశ్వత సచివాలయం, రాష్ట్ర అసెంబ్లీ, హైకోర్టు భవనాలకు శంకుస్థాపన చేస్తారు. వాటితో పాటు రాష్ట్ర ఎమ్మెల్యేలు, మంత్రుల గృహ సముదాయాలకు సైతం

...మిగతాది 2 లో

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. మే డే.. జిందాబాద్

2 లో

## ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

- అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయండి
- ఖేలో ఇండియా కింద శాతవాహన వర్సిటీలో మల్టీపర్పస్ హాల్ మంజూరు చేయండి
- కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్
- ప్రధానమంత్రి ఆమోదం అనంతరం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ
- సింథటిక్ ట్రాక్, మల్టీపర్పస్ హాలు ఏర్పాటుపైనా తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడి



**జయభేరి, హైదరాబాద్ :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయకు మరోమారు విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల

...మిగతాది 2 లో




## సింగిల్ బెంచ్ ఉత్తర్వులను రద్దుకు నిరాకరించిన సీజే ధర్మాసనం

**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 30:**

గ్రూప్1 టీజీపీఎస్సీ దాఖలు చేసిన అప్పీలు పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని టీజీపీఎస్సీ కోరింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసేందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. ఇవాళ సింగిల్ బెంచ్‌లో విచారణ జరుగనున్నందున జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్‌లోనే పిటిషన్లపై తేల్చుకోవాలని ధర్మాసనం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సూచించింది. గ్రూప్1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు

...మిగతాది 2 లో

ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

## మృతుల కుటుంబాలకు సంతాపం

సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఈ సారి కూడా బాలికలదే పైచేయి

పైగా విద్యార్థులు హాజరయ్యారు.దో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కోకరిక్యులర్ యాక్టివిటీస్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్‌ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. గురుకులాల్లో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. గత ఏడాదితో పోలిస్తే 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదు అయ్యింది. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ సారి కూడా బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలుర కంటే బాలిలు 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అలాగే రెండు పాఠశాలలు మాత్రం సున్నా శాతం ఫలితాలు పొందాయి. టెన్త్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా 99.29 శాతంతో ప్రథమ స్థానంలో ఉండగా.. వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం.. మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై ఇప్పటికే అధికారులకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చింది. దీంతో ఈ పరీక్ష ఫలితాలు ఈరోజు విడుదల చేశారు. డ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కోకరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

## దోస్త్.. కు అంతా సిద్ధం

విడతల్లోనే దోస్త్ ద్వారా ప్రవేశాలు నిర్వహించి జూన్ 16 నుంచి తొలి సెమిస్టర్ తరగతులను ప్రారంభించాలని ప్లాన్ చేసింది. ఇంకా దోస్త్ ప్రకటన వెలువడక పోవడంతో అకగమిక్ ఇయర్ ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తుంది ఈసారి దోస్త్‌లో బకెట్ విధానాన్ని తొలగించాలని కొద్దిరోజుల క్రితం ఉన్నతవిద్యామండలి కార్యాలయంలో జరిగిన యూనివర్సిటీ వీసీ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. అయితే ఆ నిర్ణయం తీసుకునే అధికారం ఉన్నత విద్యామండలికి గానీ వీసీలకు గానీ లేదు. దీంతో విద్యాశాఖ కస్సున లేచింది. తమకు సమాచారం ఇవ్వకుండా, తమ ఆమోదం లేకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే పది రోజుల క్రితం వీసీలతో సమావేశం నిర్వహించినా.. ఆ సమావేశానికి సంబంధించి తీర్మానాల కాపీ (మినిట్స్) ఇంతవరకు అందలేదు. దాంతో ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ జారీలో జాప్యం నెలకొంది.ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. మొదట ప్రకటించిన షెల్యూల్ ప్రకారం ఏప్రిల్ 28న నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావాల్సి ఉండగా దానిని మే 2కు వాయిదా వేశామన్నారు. మే 19 వరకు స్వీకరన ఉంటుందని వెల్లడించారు.

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులను రద్దుకు..

పాటించలేదంటూ అభ్యర్థులు ఆరోపించారు. రీకౌంటింగ్‌లో మార్కులు, టీజీపీఎస్సీ జారీ చేసిన మెమో మార్కులకు తేడాలున్నాయని పిటిషన్లు హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ పిటిషన్లను విచారించిన సింగిల్ బెంచ్ ధర్మాసనం ఈ నెల 17న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గ్రూప్ 1 నియామకపత్రాలను ఇవ్వొద్దని జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు టీజీపీఎస్సీని ఆదేశించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని చెప్పారు. అయితే, సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయాలంటూ హైకోర్టులో టీజీపీఎస్సీ అప్పీల్ చేసింది. కేసు ప్రస్తుతం విచారణలో ఉన్నందున జోక్యం చేసుకునేందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణను ముగించింది. మరో వైపు బుధవారం సింగిల్ బెంచ్‌లో గ్రూప్ 1 పిటిషన్లపై విచారణ జరుగనున్నది.

## ఈఎస్ఐ.. ఏర్పాటు చేయండి

వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అట్లాగే శాతవాహన వర్శిటీలో, ఖేలో ఇండియా' కింద మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ పై మూడు అంశాలకు సంబంధించి చర్చించారు. కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై గతంలోనే కేంద్ర కార్మిక మంత్రిని బండి సంజయ్ కలిసిన విషయం తెలిసిందే. మరోసారి ఈ అంశంపై చర్చించారు. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులు సహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది కార్మికులు వైద్య చికిత్సకు నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం అంబేద్కర్ స్టేడియంకు వేలాది మంది వస్తుంటారని, వారి సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా పథకం కింద కరీంనగర్ లోని శాతవాహన వర్శిటీలో రూ.16 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ హాల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారని చెప్పారు. దీనిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎస్ఏఐ, అధికారులు ఇటీవల శాతవాహన వర్శిటీని సందర్శించి మల్టీపర్పస్ హాలు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికను రూపొందించి కేంద్రానికి పంపిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. బండి సంజయ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ కరీంనగర్ లో ఈఎస్ఐ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, శాతవాహన వర్శిటీలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు అంశాలను త్వరితగతిన పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయ ఆదేశించారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. మే డే.. జిందాబాద్

జయభేరి, హైదరాబాద్ :

**జయభేరి అభిమానులకు.. అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు..**

**ఎర్రని ఎండల్లో ఎండుకుంటూ, రక్తపు ధారలై చెమట చుక్కలుజారిపోతున్న.. బానిస బతుకుల కింద మెతుకుల కోసం పొట్ట చేత పట్టుకొని, భూస్వాముల పెత్తందార్ల చెప్పల కింద పురుగుల బతికిన రోజులు ఇక చెల్లవంటూ, కార్మికులందరూ ఏకమై ఉవ్వెత్తున ఎగసేన సెగ ప్రపంచ కార్మిక సంఘాలన్నింటినీ ఏకమయ్యేలా చేసింది.. ఎర్రని ఎండల్లో సురసుర కాలుతున్న బండలను పిండి చేసే కూలన్నల కడుపు మంట ఒక్కసారిగా పెత్తందారుల భూస్వాములను కాల్చివేసింది.. జై కార్మిక అన్న అనే పదం ఫిరంగిలా మోగిన తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలబడి ప్రాణాలు పోగొట్టుకుంది.. ధైర్య సాహసానికి ప్రతిరూపం కార్మిక జీవితం... ఏయ్ కూలోడా ....ఇక్కడ రా... అనే మాటలు నుంచి ఏమండీ.. కూలికి వస్తారా... అనే వరకు తెచ్చుకున్న పోరాట దీక్షలు కార్మిక సోదరులు... అందరి కష్ట ఫలితం నేడు మనం జరుపుకుంటున్న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం.... ఒకసారి ఆనాటి సంగతులను తెలుసుకుందాం**



అంతర్జాతీయ కార్మిక ఆవిర్భావ కార్మిక దినోత్సవం. ప్రపంచంలో ఈరోజు కున్న ప్రత్యేకత అంత విలక్షణమైనది. ఎందుకంటే బానిస బతుకుల కింద సమయపాలన లేకుండా రోజు మొత్తం పని చేసే ఆ రోజుల్లో పనికి సమయ వేళలు నిర్ణయించ లేని స్థితిలో చాలా దేశాల్లో బానిస కార్మికులు తమ బ్రతుకులను పొట్టకూటి కోసం శ్రమ దోపిడీ జరుగుతున్న తట్టుకొని నిలబడగలిగి ఈరోజు వారి పోరాటం ద్వారా మనం ఎనిమిది గంటల పని చేస్తూ స్వేచ్ఛగా మనం బతుకుతున్నాం. దానికి ప్రధాన కారణం 1886లో షికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శన అంతర్జాతీయ కార్మిక దినోత్సవానికి పురుడు పోసింది.

1886 మే ఒకటవ తేదీన ప్రపంచ దేశంలోని అనేక మంది కార్మికులు మొక్కవుని దీక్షతో పోరాటాన్ని రగిలించారు. అలా పోరాట స్ఫూర్తిని కొనసాగుతున్న తరుణంలో నాలుగవ రోజున శిఖగులోని హే మార్కెట్లో చాలామంది కార్మికులు నిరసన ప్రదర్శన జ్వాలలు నింగిని తాకించేలా చేశారు. మౌనంగా చేస్తున్న ఆ ప్రదర్శన కాస్త రసాభాసగా మారడంతో వెంటనే రక్షక భటులు జరిపిన కాల్పుల్లో మన కార్మికులు తమ ప్రాణాన్ని పోగొట్టుకున్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న మన కార్మిక బిడ్డలు మౌన ప్రదర్శన చేస్తూ ఉన్న సందర్భంలో కావాలని కార్మికుల్లో అలజడిని సృష్టించి పోలీసుల తుపాకులకు బలి అయ్యేలా ఆనాటి పాలన యంత్రాంగం కుటిల పండగలకు ఎందరో కార్మికులు కాల్పుల్లో తమ ప్రాణాన్ని అర్పించారు. ఇక ఆ ప్రాణం 1889 నుంచి 90 వరకు ప్రపంచంలోనే అనేక దేశాల్లో నిరసన కార్యక్రమాలు ఉద్యమాలు నిరసన ప్రదర్శనలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి.ఎక్కడికక్కడ కార్మిక కర్షకవీరులందరూ తమ పనులను ఆపేసి కార్మిక పోరాటంలో అమరులైన కార్మికుల కోసం వారి ఆత్మను శాంతి చేకూర్చేలా కార్మికుల్లో ఒక ఐక్యత ఏర్పడి అనేక దేశాల్లో కార్మికులందరూ ఉద్యమ ప్రదర్శనలు భారీ ఎత్తున జరిపారు. దీనికి ప్రధాన కారణం రోజులు కేవలం ఎనిమిది గంటల సమయం మాత్రమే పనికి కేటాయించాలని కార్మికులు పదేపదే అనేక ప్రదర్శనలో తమ ప్రధాన డిమాండ్ ను ఆరోజు సంధించారు. ఇది మింగుడు పడని పెట్టుబడిదారీ వ్యవస్థ భూస్వామ్య వ్యవస్థ వీటికి తోడు పరిపాలన వ్యవస్థ పూర్తిగా కార్మికులను బానిసలుగా మార్చేసింది. దీన్ని సహించని ప్రపంచ దేశాల్లోని నలుమూలల ఉన్న కార్మిక సోదరులు తమ కోసం ప్రాణాలు అర్పించిన కార్మిక సోదరుల ఆత్మ శాంతి కోసం ఎలాగైనా ఈ పోరాటంలో విజయం సాధించాలని రోజుకి 8 గంటల పని సమయం ఉండాలని చేసిన పోరాటం దాదాపు 1890 మే 1న బ్రిటన్ లోని హైడ్ పార్కులో భారీ స్థాయిలో అంటే దాదాపు మూడు నాలుగు లక్షల మంది కార్మికులతో జరిపిన ఈ ప్రదర్శన ప్రపంచ చరిత్రలో నిలిచిపోయింది.

**కేవలం బ్రిటన్ లోనే కాకుండా అనేక దేశాల్లో ఇదే నినాదంతో విభిన్న రకాలుగా కార్మికుల ప్రదర్శనలు ఆకాశాన్నంటాయి. కేవలం యాంత్రిక జీవన విధానంలో సామాజిక స్పృహ చైతన్యం కూడా పెరుగుతూ వచ్చింది. భారతదేశంలోని కలకత్తా నగరంలో కార్మికుల పని గంటల సమయం హౌరా రైల్వే స్టేషన్ లో 1862లో భారీ ఎత్తున సమ్మెలు నిర్వహించారు కార్మికులు. అంటే అప్పటివరకు భారతదేశంలో రైల్వే కార్మికులు 10 గంటలు దాదాపు పని చేసేవారు. ఆనాడు బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పని చేస్తారో కార్మికులమైన మేము అన్ని గంటలే పనిచేస్తామనే ఉద్యమం ఊపందుకుంది. కానీ ఆ ఉద్యమం ప్రజాపోరు ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేకపోయింది. ఎందుకంటే పెట్టుబడిదారీ వ్యవస్థ భూస్వామ్య వ్యవస్థ ఉన్నంతవరకు శ్రమదోపిడి భారీ స్థాయిలో జరుగుతుంది. ఎక్కువ సేపు పని చేయించుకోవడం తక్కువ జీతాన్ని అందించడం పరిపాటిగా మారిపోయింది. అడిగే వారు ఎవరూ లేకపోవడం అడిగితే ఆ పని దొరుకుతుందో లేదో అన్న భయం ఏర్పడడం చాలా మంది కార్మికుల్లో ఉద్యమం చేయాలని ఉన్న అలసబడ్డ బ్రతుకుల కింద మెతుకుల కోసం ఆరాటపడ్డ జీవితాల అవి... అందుకే కాలానుగుణంగా మారుతున్న జీవితాలకు అడ్డం పట్టేలా జాతీయ అంతర్జాతీయ ఘటనలు ఈ సమాజానికి కనువిప్పు కలిగించాయి. చికాగో ఉద్యమంలో కార్మిక సోదరులు చిందించిన రక్తం ప్రపంచంలోని దేశాల్లో ఉన్న కార్మికుల పాదాలు తాకి అంతర్జాతీయ కార్మికుల ఐక్యత ఏకమయ్యేలా ప్రపంచానికి అంతటికి ఒక కొత్త వెలుగును అందించే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.. అలా కార్మిక సోదరులు ఉద్యమాన్ని నిరసనలు ప్రాణత్యాగాలు జరిగిస్తున్న నేపథ్యంలో క్రమంగా షికాగోలో జరిగిన ఒక కార్మిక ప్రదర్శనలో కార్మిక ఉద్యమంలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1న కార్మిక దినోత్సవం గా జరుపుకోవాలని ఒప్పందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం ఏర్పాటైనదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే గా రూపుదిద్దుకుంది.**

**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకున్న నేడు జరుగుతున్నది ఏంటి.?**

వాస్తవానికి కార్మిక దినోత్సవం రోజున సెలవు ప్రకటించి కార్మికులందరూ తమ ఐక్యతను చాటుకుంటారు కార్మిక ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నా కార్మికులు ఎక్కువగా పని చేసేది మురికి కాలువలు తీయడం రిక్షాలు తొక్కడం బస్తాలు మోయడం గుమస్తాలుగా బతకడం రైల్వే కూలీలుగా బతకడం ఇలాంటి చోట్లలో ఎక్కువ మంది కార్మికులు తమ జీవితాలను బలి పెట్టుకుంటున్నారు. రోజులు మారుతున్న గ్లోబరైజేషన్ తర్వాత ప్రతి మనిషి పూర్తిగా యాంత్రిక జీవనంపై ఆధారపడి నా కుటుంబాలు ఎక్కువగా ఎక్కువ పని చేస్తే ఓటి దొరుకుతుందన్న ఆలోచనలతో తమ జీవితాలను ఖననం చేసుకుంటున్నారు. పనికి తగిన జీతం ఇంకా ఉంది అని అంటే అది ప్రశ్నార్థకమే? ఇప్పటికీ కార్మికులు సంఘటితంగా పోరాడుతూనే ఉన్న ఎన్నో జఠిలమైన సమస్యలకు ఇంకా పరిష్కారం లభించలేదు. కార్మికుల సంఘాల ఐక్యత ఎలా ఉన్నా వారి సమస్యలను వారి కుటుంబాల్లో ఉన్న ఆర్థిక ఇబ్బందులను తొలగించేలా మన కుమారు పాలకులు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రితో పాటు ఆయన అనుచర గణం కార్మికులకు సరైన అవకాశాలు కల్పిస్తూ వానికి పనికి తగ్గ వేతనాన్ని అందించినప్పుడే కార్మిక దినోత్సవానికి అర్థం చేకూరుతోంది. ప్రజల శ్రమను దోపిడీ చేస్తున్న ఆ రోజు నుంచి ఈరోజు కైనా వాళ్లు మనుషులే వాళ్లకు కష్టాలు కన్నీళ్లు ఉంటాయి అని ఆలోచించే ప్రభుత్వాలు ఒకసారి మానవత్వంతో ఆలోచించాలి. మే డే దినోత్సవాన్ని పండుగలాగా కాకుండా అర్థాన్ని చేకూర్చేలా కార్మికుల జీవితాల్లో పని వేళలో 8 గంటల సమయాన్ని అందిస్తున్న వారికి పనికి దగ్గర జీతాన్ని అందిస్తూ పోరాటానికి అర్థం పరమార్థాన్ని తెలపాల్సిన బాధ్యత పాలక యంత్రానిదే...



కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

**మన దేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.**

1942 నవంబరు 27న ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో అంబేద్కర్ తొలిసారి ప్రతిపాదించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే ఈ దేశంలో కార్మిక చట్టాలే లేవు. కార్మికులకు స్వేచ్ఛ సమానత్వం లేని లేదు. నిరంతరాయంగా రాజ్యాంగ పీటికలో ఆయన చేసిన కృషి, త్యాగాలను కచ్చితంగా గుర్తు చేసుకోకపోతే మేడే రోజుకి అసలైన అర్థం లభించదు. ఈ దేశ కార్మికలోకం పని గంటలను 12 నుంచి ఎనిమిదికి తగ్గించాలని 1945 నవంబరు 27, 28 తేదీల్లో జరిగిన ఏడో సదస్సు... కర్మాగారాల్లో వారానికి 48 గంటల పని విధానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 1923 నాటి కార్మికుల పరిహార చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, 1943 నాటి కర్మాగారాల చట్టాలలో కార్మికులకు అనుకూలంగా సవరణలు తీసుకొచ్చేందుకు వివిధ స్థాయిల్లో అంబేద్కర్ చర్యలు చేపట్టారు. పరిశ్రమల్లో రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించారు. బ్రిటన్ తరహాలో వారానికి 48 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారు. కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా అంబేద్కర్ కృషితో వచ్చిన నిబంధనలు, మారిన లేదా తెచ్చిన చట్టాలు ఇవీ... పనిగంటలు ఎనిమిదికి తగ్గింపు, లింగభేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం, వేతన చెల్లింపు చట్టం, కనీస వేతనాల చట్టం, ఉద్యోగుల వేతన సవరణ చట్టం, భారత కర్మాగారాల చట్టం, భారత కార్మిక సంఘ చట్టం, కార్మికుల పరిహార చట్టం, కార్మికుల రక్షణ చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐ) చట్టం, మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం, బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి, బోనస్ చట్టం, మహిళా కార్మికుల సంక్షేమ నిధి, బొగ్గు గనుల్లో భూగర్భ పనుల్లో మహిళల నియామకంపై నిషేధం పునరుద్ధరణ, వేతనంతో కూడిన సెలవులు, సామాజిక భద్రత. కార్మికుల కోసమే పార్టీ పెట్టిన తొలి భారతీయ నాయకుడు ఆయనే. 1936 ఆగస్టులో అంబేద్కర్ 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ(ఐఎల్‌పీ)'ని స్థాపించారు. తమది కార్మికుల పార్టీ అని ఐఎల్‌పీ ప్రకటించుకొంది. ప్రభుత్వ, ప్రైవేట్ అసంఘటిత కార్మికులందరికీ ఎన్నో హక్కులు, భద్రతను కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. కాబట్టి మేడే సభల్లో ఆయన చిత్రపటాన్ని పెట్టి, కార్మికుల ప్రయోజనాలకు ఆయన చేసిన కృషి గురించి కార్మిక లోకం, కమ్యూనిస్టులు స్మరించుకోవాలి. నేటికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో మనం జీవనం కొనసాగిస్తున్న గ్లోబలైజేషన్ సమాజంలో న్యూక్లియర్ కుటుంబాలతో ఆర్థిక ఇబ్బందులతో మనం ఇంకా కార్మిక చట్టాలను పూర్తిగా దక్కించుకోలేకపోతున్నాం... అంబేద్కర్ అందించిన పోరాట స్ఫూర్తిని ఆయన దారి చూపిన బాటను ఎప్పుడూ మరవకుండా జీవితంలో పోరాటాన్ని ఒక భాగంగా చేసుకుని కార్మికులు తమ ఐక్యతను చాటుకుంటూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకోవాలని అంబేద్కర్ మన స్ఫూర్తిగా చట్టాన్ని చేశారు.... ప్రజాస్వామ్యంలో చట్టాలను కార్మికులకు రావాల్సిన సంక్షేమం అభివృద్ధి స్వేచ్ఛ సమానత్వాన్ని పోరాటం ద్వారానే సాధించుకోవాలని అంబేద్కర్ జీవితమే మనకు బోధిస్తుంది.

## రేపు అమరావతికి ప్రధాని మోడీ

ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఆలిండియా సర్వీసెస్ అధికారుల నివాస సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. దాదాపు రూ.57,962 కోట్ల కేంద్ర ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభాలు చేయనున్నారు. నాగాయలంకలో మిసైల్ టెస్ట్ రేంజ్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు విశాఖలో యూనిటీ మాల్‌కు శంకుస్థాపన, రూ.3,680 కోట్ల నేషనల్ హైవే పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. వీటితో పాటు గుంటూరు-గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా ఖాజీపేట - విజయవాడ మార్గంలో మూడో లైన్ ప్రారంభించనున్నారు. ప్రధాన మోడీ అమరావతికి వచ్చేస్తున్నారు. మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చెయ్యబోతున్నారు. ఈ సందర్భంగా విజయవాడ మీదుగా వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి తెచ్చారు ఏపీ పోలీసులు. ఎవరు ఏ రూట్‌లో వెళ్ళాలి అనే అంశంపై ఏపీ డీజీపీ కార్యాలయం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.



**ప్రధాని మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్**

- ప్రధాని 2వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు.
- అక్కడి నుంచి హెలికాప్టర్ లో అమరావతిలోని హెలిప్యాడ్‌కు ఆయన చేరతారు. మొదట అనుకున్నా పహల్గాం ఉగ్రదాడి కారణంగా రోడ్డు షో రద్దు చేశారు.
- 3.45 గంటల నుంచి 4 వరకు అమరావతి పెవిలియన్ ప్రధాని మోదీ సందర్శిస్తారు.
- సాయంత్రం 5 గంటల వరకు సభ జరుగుతుంది. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చేసి అనంతరం సభలో పాల్గొంటారు.
- 5.10 గంటలకు హెలికాప్టర్లో బయల్దేరి గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.
- 5.20కి గన్నవరం నుంచి బయల్దేరి ప్రధాని మోదీ ఢిల్లీ వెళతారు.
- మే 2 న విజయవాడపై నుంచి వెళ్లే వాహనాల దారి మళ్ళింపు ఇలా..!
- ప్రధాని పర్యటన నేపథ్యంలో మే 2, 2025న ఉదయం 5:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులోకి వస్తాయి.

**ట్రాఫిక్ మళ్లింపులు**

1. చెన్నై వైపు నుంచి విశాఖకు విజయవాడ మీదుగా, ఇబ్రహీంపట్నం, నందిగామ వైపు వెళ్లే భారీ గూడ్స్ వాహనాలని దారిమళ్లిస్తారు. వీటని త్రోవగుంట నుంచి చీరాల బాపట్ల, రేపల్లె అవనిగడ్డ, పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపునకు మళ్లిస్తారు. విశాఖపట్నం నుంచి చెన్నైవైపు వాహనాలు కూడా అలానే వస్తాయి.
2. చిలకలూరిపేట వైపు నుంచి విశాఖవెళ్ళే వాహనాలను చిలకలూరిపేట నుంచి NH16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు నుంచి పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ - హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు.
3. చెన్నై నుంచి విశాఖ వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుంచి ఉన్నవ గ్రామం, ఏ.బి.పాలెం, వల్లూరు, పాంద్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన మీదుగా అవనిగడ్డ, పామర్రు, గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు.
4. గుంటూరు నుంచి విశాఖ వైపు వెళ్ళే వాహనాలను బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుముడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు, గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు
5. గన్నవరం వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు ఆగిరిపల్లి శోభనాపురం గణపవరం మీదుగా వెళ్లాలి. మైలవరం జి. కొండూరు ఇబ్రహీంపట్నం మీదుగా దారి మళ్లిస్తున్నారు.
6. విశాఖ సిటీ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు, మైలవరం జి. కొండూరు, ఇబ్రహీంపట్నం వైపు వెళ్లాలి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వచ్చే వాహనాలు కూడా ఇదే రూట్ లో వెళ్తాయి.

# ప్రతి 4 నెలలకు ఒక కమిషనర్.. ఇదేం పాలనా.. గ్రేటర్ హస్తవ్యస్తం

జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 30:



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.... దేశంలోనే పెద్ద కార్పొరేషన్లలో ఒకటి. వేలాది కోట్ల రూపాయల బడ్జెట్. కోటి మందికి పైగా జనాభా. అలాంటి కార్పొరేషన్ లో పథకాలు అమలు చేయాలన్నా...ప్రాజెక్టులు టేకప్ చేయాలన్నా.. పనులు ప్రాధాన్యతలు అవసరాలను బట్టి చేపట్టాలన్నా వాటిపై ఉన్నతాధికారులకు సరైన అవగాహన ఉండాలి. 16నెలల్లో నలుగురు కమిషనర్లు...ఇదీ మన జీహెచ్ఎంసీ పరిస్థితి అన్న టాక్ తెలంగాణ రాజకీయ వర్గాల్లో విన్పిస్తోంది. హైదరాబాద్ నగరాభివృద్ధికి జీహెచ్ఎంసీ అనేది గుండెకాయ లాంటిది. అలాంటి జీహెచ్ఎంసీలో పట్టుమని 16నెలలు కూడా కాలేదు. అప్పుడే నలుగురు కమిషనర్లు మారారు. దీంతో నగరాభివృద్ధి కొంత కుంటుపడుతోందన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. ఎందుకంటే జీహెచ్ఎంసీ 625 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన భారీ లోకల్ బాడీ. చావు పుట్టుకల లెక్కల నుండి మొదలుకొని వేలాది కోట్ల రూపాయల ప్రాజెక్టుల టేకప్ వరకు అనేక పనులు సిటిజన్స్ కు చేసి పెట్టాల్సిన సంస్థ.ఇలాంటి ముఖ్యమైన గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పోస్ట్ అంటే అంత ఆషామాషి కాదు. ఉదయం పారిశుద్ధ్యం నుండి మొదలుకొని రాత్రి స్ట్రీట్ లైట్స్ వరకు పనులన్నింటినీ చక్కబెట్టాలి. ఇలాంటి ముఖ్యమైన కార్పొరేషన్ లో అన్ని పనులను అధికారులతో సమన్వయంతో కలిసి ముందుకు తీసుకెళ్లాలి. ఒక్కమాటలో చెప్పాలంటే బల్దియా బాస్.. ఆల్ ఇన్ వన్ అని చెప్పాలి. అయితే జీహెచ్ఎంసీకి వస్తున్న అధికారులు ముచ్చటగా మూడునాలుగు నెలలు కాకముందే సీటు మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.2023 సాధారణ ఎన్నికల కంటే కొద్ది నెలల ముందే జీహెచ్ఎంసీకమిషనర్ గా వచ్చిన రోనాల్డ్ రోస్ ను ఎన్నికలు పూర్తైన తర్వాత ఏడు నెలల్లోనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. ఆ స్థానంలో ఆమ్రపాలి కాటానుగా నియమించింది. రెండు నెలలు ఇంచార్జిగా కొనసాగించి ఆ తర్వాత పూర్తిస్థాయిలో మరో రెండు నెలలు అవకాశం కల్పించింది.ఆమ్రపాలి కేవలం 4 నెలలు మాత్రమేజీహెచ్ఎంసీ కమిషనర్ గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఏపీకి వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో ఇలంబర్తిని గ్రేటర్ కమిషనర్ గా నియమించింది ప్రభుత్వం. జీహెచ్ఎంసీలో రిపోర్టు చేసే కంటే ముందే జార్ఖండ్ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించడంతో ఝార్ఖండ్ నుండే నెల రోజులపాటు గ్రేటర్ పరిస్థితిని చక్కబెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఉన్న ఇలంబర్తి. 2024 నవంబర్ 14 నుండి పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకున్న ఇలంబర్తి.. కేవలం 5 నెలల్లోనే మళ్లీ ట్రాన్స్ ఫర్ అయ్యారు. ఇప్పుడు ఇలంబర్తి స్థానంలో ప్రభుత్వం ఆర్ వి కర్ణన్ నుజీహెచ్ఎంసీ నూతన బాస్ గా నియమించింది. జీహెచ్ఎంసీపై పట్టు సాధిస్తున్న తరుణంలో ఈ విధంగా 4నెలలకోసారి కమిషనర్లను మార్చడంతో పాలన గాడి తప్పుతుందన్న వాదనలు గ్రేటర్లో వినిపిస్తున్నాయి. మొదట్లో రోనాల్డ్ రోస్ జిహెచ్ఎంసిపై పట్టు సాధించి అనేక పనులను వేగంగా కంప్లీట్ చేసే తరుణంలోనే ఆయన ట్రాన్స్ ఫర్ కాగా... తాజాగా ఇలంబర్తి కూడా బదిలీ కావడం చూస్తుంటే బల్దియా పాలన ఏడాది కాలంగా మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది. ఇటీవల కాలంలో జిహెచ్ఎంసిలోని అనేక అక్రమాలపై ఫోకస్ చేశారు ఇలంబర్తి. ఉన్నతాధికారులందరూ పనుల్లో ఉండేటట్లు ఆయా విభాగాల్లో ఉన్న లోపాలను గుర్తించి వేగంగా సిటిజన్స్ కు సేవలు అందేలా ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క విభాగంలోని లోపాలను గుర్తించి వాటిలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణలు కూడా చేయించారు. ఇంజనీరింగ్ విభాగంలో పలు సర్కిళ్లలో పనులు కాకుండానే బిల్లులు చెల్లించారన్న ఆరోపణలపై విచారణ జరిపించారు.అందులో కొన్ని అంశాల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించిన కమిషనర్..చర్యలకు ఉపక్రమించే తరుణంలోనే తాజాగా ట్రాన్స్ ఫర్ అయ్యారు. బర్త్ అండ్ డెత్..మలేరియా విభాగంలో కూడా విజిలెన్స్ ఎంక్వైరీ చేయించి ప్రాథమికంగా కొన్ని చర్యలు తీసుకున్నారు. ఇక పన్నుల వసూళ్లలోనూ..ఫిర్యాదులు అందడంతో వాటిని కూడా పరిష్కరించి వ్యవస్థను గాడిన పెట్టారు ఇలంబర్తి. అందువల్లే ఈ ఏడాది 2వేల,40 కోట్ల రూపాయల ఆస్తి పన్నును వసూలు చేసి రికార్డును క్రియేటర్ చేసింది జీహెచ్ ఎంసీ.రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి... తాజాగా ఇలంబర్తి..జీహెచ్ ఎంసీ కమిషనర్లుగా పాలనపై ఫోకస్ పెట్టి తమదైన ముద్ర వేసే సమయంలోనే వారిని మార్చి వేస్తుండడం కారణంగా బల్దియా పాలన గాడిన పరిస్థితి లేకుండా పోయింది. అయితే ఇలా వరుసగా కమిషనర్లు మారడం వెనుక ప్రజాప్రతినిధుల హస్తం ఉందన్న చర్చ సాగుతోంది. మరి ఇప్పటివరకు మారిన ముగ్గురు అధికారులు కూడా ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న పేరుంది. జీహెచ్ఎంసి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు...ఇలా ఎవరు చెప్పినా ఎన్ని ఒత్తిళ్లు చేసినా నిబంధనల ప్రకారమే వీరంతా నడుచుకున్నారు.మేయర్ కార్యాలయంలో పనిచేసే రిటైర్డ్ ఉద్యోగుల ఎక్స్ టెన్షన్ విషయంలోనూ... లిమిట్ కు మించి చేసిన బిల్లుల చెల్లింపుల్లోనూ కమిషనర్లందరూ చాలా స్ట్రిక్ట్ గా వ్యవహరించారని బల్దియాలో టాక్. ఇక ఉద్యోగుల ట్రాన్స్ ఫర్స్ విషయంలోనూ...నిబంధనలు పాటించని నిర్మాణాల ఆక్యుపెన్సీవ్ సర్టిఫికెట్ల జారీ చేసే విషయంలోనూ నగర ప్రజా ప్రతినిధుల మాటలు భే ఖాతరు చేశారన్న వాదనలు ఉన్నాయి. మేయర్ కార్యాలయంతో పాటు ప్రజా ప్రతినిధుల విషయంలో కొనసాగిన గ్యాప్ వల్లే కమిషనర్లు మారుతున్నారా అనే అంశానికి బల్దియా ప్రధాన కార్యాలయంలో అవుననే సమాధానం వస్తుందన్న టాక్ విన్పిస్తోంది.అయితే త్వరలోనే జీహెచ్ఎంసీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ముక్కుసూటిగా ఉండే ఇలంబర్తిని ట్రాన్స్ ఫర్ చేసి.. ఆర్వీ కర్ణన్ ను నూతన కమిషనర్ గా నియమించడం వెనుక ఏదో మర్మం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది.

---



## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

- శామీర్ పేట మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత
- మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని హారిక

జయభేరి, ఏప్రిల్ 30:

బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పలు ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తమ సత్తా చాటారు. ఇక మండలంలోని లాల్ గడి మలక్ పేట లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని కీర్తి 542 మార్కులు సాధించి మండల స్థాయి టాపర్ గా నిలిచారు. ఇక తుంకుంట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని లహరికి 536 మార్కులు రాగా , పొన్నాల లోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న హారిక 533 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలల్లో ఉత్తీర్ణత పెరగడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తూ విద్యా ప్రమాణాలను పెంపొందిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ ఫలితాలతో తమలో మరింత విశ్వాసం నెలకొందని ముందు మరిన్ని ఫలితాలు సాధించి ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

---

## బాధితులను పరామర్శించిన అధికారులు

జయభేరి, రంగారెడ్డి:

అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 లో ఇటీవల ప్రమాదానికి గురైన గుడిసెలను ఈరోజు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని.. తమ సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వెళ్లారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు కాలిపోయాయని...అగ్ని ప్రమాద వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తామని అయన హామీ ఇచ్చారు.

---

## బీసీ సంక్షేమ సంఘం, వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

- బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ

జయభేరి, దేవరకొండ :



దేవరకొండ పట్టణంలోని చందంపేట మండలానికి చెందిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తుర్క వెంకటేశ్వర్లు పద్మావతి పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కి బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల నుండి ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో వివిధ హోదాలలో పనులు చేసినారు. అందరితో డిపార్ట్మెంట్ వారితో సిబ్బందితో కలిసిమెలిసి ఎంత ఉత్సాహంగా పనిచేస్తూ అటవీ భూములను అక్రమంగా ఆక్రమించుకుంటే వాటికి అడ్డుపడి సిబ్బందితో కలిసి గవర్నమెంట్ కు చెందేటట్టు ఎంతో కృషి చేశారు. రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా గవర్నమెంట్ జీవో ప్రకారం మీ సేవలు డిపార్ట్మెంటుకు ఇంకా అవసరం కాబట్టి టైం ఎక్స్టెన్షన్ చేసుకొని మళ్లీ మీ యొక్క వృత్తిని కొనసాగించాలని కోరుకుంటున్నారు, కాబట్టి మీ యొక్క కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఏకుల రాజారావు, ఇరగ దిండ్ల శ్రీను, గౌరోజు బ్రహ్మాచారి, కూరెళ్ళ కృష్ణ చారి, సంపంగి సైదులు, ఓర్సు బిక్షపతి, గోగుల నరసింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

- ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

జయభేరి, దేవరకొండ :




దేవరకొండ అటవీ శాఖ ఆధ్వర్యంలో తుర్కా వెంకటేశ్వర్లుపద్మావతి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పదవి విరమణ సన్మాన మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని,శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని కోరారు. ఉద్యోగ సమయంలో తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగే వారని, క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ,ఎస్ ఎస్ హష్మి, ఎన్. భాస్కర్, ఎఫ్ ఎస్ ఓ లు శేఖర్ రెడ్డి, వెంకటేశం, మల్లారెడ్డి, డి ఆర్ ఓ శ్రీదేవి, ఎఫ్ బీ ఓ లు రాజశేఖర్,జనార్దన్, చంద్రకళ, మాజీద్, సహా ఉద్యుగులు పాల్గొన్నారు.

---

## పరీక్ష రాసి.. తిరిగి రాని లోకానికి

జయభేరి, మేడ్చల్:



గుర్తు తెలియని వాహనం ఢీకొని విద్యార్థిని మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల్ నల్లమడుగుల తండా కు చెందిన ధనావత్ అర్చన (16) తన అన్నతో కలిసి మంగళవారం సాయంత్రం సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో టీజీఈఏపిసిఈటి పరీక్ష రాసేందుకు వచ్చింది. పరీక్ష రాసిన అనంతరం రాత్రి కండ్లకోయలో తన బంధువుల ఇంట్లో ఉండి తెల్లవారుజామున తన అన్నతో ద్విచక్ర వాహనంపై నల్లమడుగుల తాండ వెళ్తున్న క్రమంలో మేడ్చల్ లో గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టింది. దీంతో అర్చన అక్కడికక్కడే మృతి చెందగా అన్న తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకొని మేడ్చల్ పోలీసులు అర్చన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

---




## జీవితమంటే పోరాటమే! ఆ పోరాటాన్ని నేర్పింది మేడే..!

- కార్మిక చట్టాల రూపకల్పనలో అంబేద్కర్ త్యాగం మరువలేనిది..
- దిశా మహిళా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు
- కే.ఇందిరా కృపాకర్

జయభేరి, తార్నాక:

ఎండలో బండలు కొట్టుకొని బతికే కూలన్న దగ్గర నుంచి మూటలు మూసే పెద్దన్న దాకా ప్రతి ఒక్కరూ కార్మికుడే.. పనిలో, వనిలో ఘనిలో కార్ఖానాలో ఇలా పనిచేసే ఏ చోటైన సమయ వేళలు 8: గంటలు, పని దినాలు, అంటూ ఉద్యమాన్ని ఉధృతం చేసి ఎందరో కార్మికులు తుపాకీ తూటాలకు బలి అయిపోయిన సందర్భంగా ఏర్పడ్డదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం... అది ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయంగా కార్మికుల దినోత్సవాన్ని మే ఒకటవ తారీఖున జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పెద్దందారీ వ్యవస్థ లో జవాబుదారీ తన లేకపోవడం పనికి తగ్గ జీతం, పని సమయం పాటించడం ఇలాంటి ఎన్నో కార్మికుల సంక్షేమ అభివృద్ధి కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్మిక చట్టంలో అనేక చట్టాలు మహిళల కోసం ఏర్పాటు చేశారు. ఆయన త్యాగం కార్మికులకు చేసిన సేవ ఈ భారతదేశం ఉన్నంతవరకు మరిచి పోలేమని జయభేరి న్యూస్ పంచుకున్నారు తెలంగాణ దిశా మహిళా సేవాసమితి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతికి ఇందిరా కృపాకర్... తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ మేడే శుభాకాంక్షలు అందించారు..

---

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



జయభేరి, మార్కుక్, ఏప్రిల్ 30 :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన చెక్కల రమేష్‌కు 16500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి తండ్రి రాములుకు అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

---

## సీఎం సహాయనిది చెక్కు అందజేత



జయభేరి, ములుగు, ఏప్రిల్ 30 :

సీఎం సహాయనిది నీరుపేదలకు వరం అని మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం మామిడియాల గ్రామానికి చెందిన జీడి కంటి చంద్రయ్యకు 22,500 చెక్కును మామిడాల తాజా మాజీ సర్పంచ్ పచ్చిమట్ల నాగరాజు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి అందజేశారు వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం సీఎం సహాయనిధి ఎంతో సహాయపడుతుందని వారు అన్నారు. పార్టీ కోసం కష్టపడే వారిని పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని అన్నారు.

---

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 30 :

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో కొల్గురు గ్రామానికి చెందిన తుమోజీ రాంచంద్రం కు 10,500/, గొడుగు అంజయ్య కు 16,500/ రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును కొల్గురు గ్రామ ఎంపీటీసీ జ్యోతి స్వామి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్, గజ్వెల్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీసేల్ అధ్యక్షులు పురం ఆంజనేయులు గ్రామ బిఆర్ఎస్ నాయకులు పురం ఆంజనేయులు, జెగ్గారి భూపాల్, శేరిపల్లి కృష్ణస్వామి, మల్లం జనార్దన్, కమ్మరి నర్సిములు, నీరుడి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## ఇంటిని పరిశీలించిన అధికారులు



జయభేరి, మార్కుక్, ఏప్రిల్ 30 :

మండలంలోని మంగళవారం సాయంత్రం ఈదురు గలులతో కూడిన వర్షం కురిసింది పాములపర్తి లో బైకడి శ్రీను వల్ల ఇంటి పై కప్పు ఎదురు గాలులకు కూలిపోవడం జరిగింది. ప్రభుతం ఆదుకోవాలి అని తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి అధర్వంలో ఆర్ఐ పిలిపించి చూపియడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, ఉప్పసర్పంచ్ పద్మ నర్సింలు, మాగి కిషన్,కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం తప్పంతా బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

■ కుండబద్దలు కొట్టిన ఎన్ ఎస్ డీఏ నివేదిక

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 30:**




కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ నివేదికను విడుదల చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై అధ్యయనం చేసిన ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారికి ఎన్‌డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్ ఇటీవల లేఖ రాశారు. బ్యారేజీల నిర్వహణ లోపాలే ఈ సమస్యలకు కారణమన్నారు. మేడిగడ్డలో ని బ్లాక్‌లను పూర్తిస్థాయిలో పరీక్షించాలని నివేదికలో పేర్కొంది.

**మేడిగడ్డ బ్యారేజ్ ఘటన**

2023 అక్టోబర్ 21 మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్ 20 నంబర్ పిల్లరు కుంగిపోయింది.
2023 అక్టోబర్ 22 కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్, సీడీఓలు బ్యారేజీ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించింది.
2023 అక్టోబర్ 25 నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం ఇంజినీరింగ్ చీఫ్, ఎల్ అండ్ టీ బ్యారేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు బ్యారేజీ కుందిన ప్రాంతాన్ని పరిశీలించారు. అక్టోర్ 28వ తేదీన రామగుండం ఈఎన్సీ ఎన్డీఎస్ఏ బృందానికి బ్యారేజీ వివరాలు అందించారు.
2023 నవంబర్ 1న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులు మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి కారణాలతో నివేదికను రూపొందించింది. నవంబర్ 4న తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించింది.
2024 ఫిబ్రవరి 13న మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, బ్యారేజీలను పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని రాష్ట్రప్రభుత్వం ఎన్డీఎస్ఏను కోరింది. కాళేశ్వరం మూడు బ్యారేజీలను పరిశీలించేందుకు ఎన్డీఎస్ఏ ఏడుగురు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసింది.
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్ ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది.
ఏప్రిల్ 24, 2025న ఎన్డీఎస్ఏ కాళేశ్వరం ప్రాజెక్టుపై తుది నివేదిక సమర్పించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ...ప్రణాళికలు లోపభూయిష్టం... ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం... జాధనంతో నాణ్యత లేకుండా బ్యారేజీలను నిర్మించి ఘోరమైన మానవ నిర్మిత విపత్తును సృష్టించారని నివేదిక పేర్కొంది. బ్యారేజీ నిర్మాణంలో వైఫల్యం, క్వాలిటీ కంట్రోల్ లేకపోవడం, బ్యారేజీల ఆపరేషన్, మెయింటెనెన్స్ వైఫల్యాలను ఎన్డీఎస్ఏ కమిటీ ఎత్తి చూపించింది.ఎన్‌డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కక్కుర్తి వల్ల రాష్ట్రానికి చాలా నష్టం జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిందన్నారు.
ఈ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.ఎక్కువ కమీషన్ల కోసం కక్కుర్తి పడి బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80 వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే, ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని తెలిపారు.వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తెచ్చారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయింది. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన ఎన్‌డీఎస్ఏపై బీఆర్ఎస్ నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారు" మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఉత్తమ్ మాటలన్నీ అబద్ధాలే..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదిక మీద మంత్రి ఉత్తమ్ మాటలన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ నివేదికలో ఎక్కడా చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ ఉద్యమ కారులు అఫ్జల్ ఖాన్

■ నూతన వధూ వరులకు ఆశీర్వాదం

**జయభేరి, ఏప్రిల్ 30:**

అలియాబాద్ చౌరస్తా వద్ద గల అనన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో సీనియర్ ఉద్యమ కారులు అఫ్జల్ ఖాన్ పాల్గొన్నారు. అనంతరం నూతన వధూ వరులు స్వప్న, సధానందం లను ఆశీర్వదించారు. అదే విధంగా తుర్కపల్లి లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన మరో వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన నూతన వధూవరులు ప్రవళిక, చంద్రశేఖర్ గౌడ్ లను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాల గ్రామాన్ని అలియాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేయాలి



**జయభేరి, ఏప్రిల్ 30:**

శామీర్ పేట మండలం పొన్నాల గ్రామాన్ని అలియాబాద్ మున్సిపాలిటీలో కలపాలని కోరుతూ పోన్నాల గ్రామస్తులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు విన్నవించారు. అయితే దీనిపై స్పందించిన ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం అందచేశారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నాల గ్రామాన్ని అలియాబాద్ మున్సిపాలిటీలో కలపడానికి కృషి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ..పొన్నాల గ్రామాన్ని అలియాబాద్ మున్సిపాలిటీలో విలీనం అయితే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్, రఘురెడ్డి, నర్సింగరావు, కృష్ణ, స్వామి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు ఎడ్లు మృతి



**జయభేరి, నల్గొండ జిల్లా :**

డిండి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు జబ్బు పెద్దయ్య కు చెందిన 2 ఎద్దులు పొలం వద్ద పిడుగుపాటుకు గురై గురువారం మృతి చెందాయి. విషయం తెలిసి తహసీల్దార్ ఆంజనేయులు తమ సిబ్బందితో ఘటన జరిగిన స్థలాన్ని, మృతి చెందిన ఎద్దులను పరిశీలించారు. రైతును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారుల వద్ద రైతు పెద్దయ్య కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంట సినియర్ అసిస్టెంట్ ముస్తఫా,సర్వేయర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక మహిళ చనిపోతూ.. ఐదురికి అవయవదానం చేసిన మహిళ



**దేవరకొండ :**

ఒక మహిళ తాను చనిపోతూ మరో అయిదురికి అవయవ దానం చేసిన ఘటన చోటుచేసుకుంది. దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామం కు చెందిన ఆవుల అలివేలు ఐదు రోజుల క్రితం హైబీపీ కారణంగా నరాలు చిట్లి హైదరాబాదులోని ఓ ప్రముఖ హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు వైద్య పరీక్షల అనంతరం ఆమె బ్రతకడం కుదరదని వైద్యులు నిర్ధారించారు. ఆమె కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆమె అవయాలను మంగళవారం ఐదురికి అమర్చినట్లు వైద్యులు తెలిపారు.

## సొంత ఎమ్మెల్యే మందుల సామేల్‌పై తిరగబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు

**జయభేరి, తుంగతుర్తి:**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై సొంత పార్టీ కార్యకర్తలు తిరగబడ్డారు. మందుల సామేల్ గెలుపు కోసం కష్టపడ్డ తమను ఆదరించడం లేదంటూ కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళనకు దిగారు. తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృ త స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరయయ్యారు. నీ గెలుపు కోసం కష్టపడ్డ మమ్మల్ని పట్టించుకోవా.. మాకే సంక్షేమ పథకాలు రాకుంటే సామాన్య జనానికి ఎం వస్తాయంటూ మందుల సామేల్‌పై తిరగబడ్డారు కాంగ్రెస్ కార్యకర్తలు.

# ఓ పెన్ జిమ్ పనులు ప్రారంభం

**జయభేరి, ఎల్బీనగర్ :**



ఆరోగ్యంగా ఉండటానికి ఓ పెన్ జిమ్లు ఎంతో ఉపయోగపడతాయని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రపస్త కాలనీ ఫేస్ 1లో ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన ఓ పెన్ జిమ్ పనులను కార్పొరేటర్ సుజాత నాయక్ బుధవారం పనులను ప్రారంభించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఓ పెన్ జిమ్ లు ఏర్పాటు చేయడం వల్ల ప్రతినిత్యం ఉదయం సాయంకాలం వేళలో యువకులు, వృద్ధులు ప్రజలు ఓ పెన్ జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయన్నారు అనంతరం ఉద్యానవనంను పరిశీలించారు కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డివిజన్లో కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు వేదరి యోగేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగభూషణం, రామ్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలి

■ తప్పెట్ల రాములు గౌడ్

■ వాడ వాడల అరుణ పతకాలను ఎగుర వేయాలని పిలుపు

**జయభేరి, ఏప్రిల్ 30:**

కార్మిక దినోత్సవం అయిన మే డే ను విజయవంతం చేయాలని మూడు చింతలపల్లి మండల భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి తప్పెట్ల రాములు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అయిన మే 1న మేడేను ఊరూరా వాడవాడలా అరుణ పతాకం ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. శ్రామికుల హక్కుల సాధన కోసం పోరాడాలని ఆయన కోరారు. 139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు జరిపిన పోరాటంలో రక్తతర్పణ చేసి అసువులు బాసిన అమరవీరుల త్యాగంతో ప్రపంచవ్యాప్తంగా మనదేశంలో కార్మికులు అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకున్నారనీ, సమ సమాజ కోసం దీక్షబూనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పదవ పరీక్ష ఫలితాల్లో సత్తచటిన గిరిజన అమ్మాయి

■ TGTWURJC తాండూరు బాలికల పాఠశాలలో చదువుతున్నా సంజన



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ కు చెందిన వ్యాడ్యా సంజన అనే గిరిజన అమ్మాయికి 502 మంచి మార్కులతో పాస్ అవ్వడం సంతోషంగా ఉందని తల్లి తండ్రులు, బంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు మరెన్నో మంచి మార్కులతో పాస్ అవుతానని మంచి కాలేజ్ లో సిట్ వస్తే ఇంకా మంచి మార్కులు సాధిస్తానని బాలిక ధీమా వ్యక్తం చేస్తుంది.

# మరోమారు ధ్వజమెత్తిన విజయం రత్న ప్రభంజనం





**జయభేరి, మేడిపల్లి :**

పదవ తరగతి ఫలితాల పరంపర విజయ విజయ్ కేతనాన్ని ఎగురవేసిన విజయరత్న విద్యార్థులు ఉప్పల్ మేడిపల్లి, పీర్జాదిగూడ, ఘట్కేసర్ మండల పరిధిలోని మన విజయ రత్న విద్యార్థులు సాధించిన అగ్రగామి శిఖరాగ్రాన నిలిచింది. సిజిపిఏలు కాకుండా మార్కుల్లో కూడా తమ సత్తా చాటి విజయదుందిమోగించిన విద్యార్థులను ప్రశంసిస్తూ విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలు..
బి. నివేదిత (590/600), కే. భార్గవ్ యాదవ్ (588/600), సిహెచ్. లక్ష్మణ్ (588/600), సిహెచ్. రోహిత్ దత్ (588/600), ఏ. సిరి (588/600), 580589 (15 విద్యార్థులు), 570579 (27 విద్యార్థులు), 560..569 (21 విద్యార్థులు), 550..559 (15 విద్యార్థులు), 540 ఆపైన (106 విద్యార్థులు), 500 ఆపైన (175 విద్యార్థులు).
సాధించిన ఫలితాలను కొనియాడుతూ.. యజమాన్యం ఈ సందర్భంగా డైరెక్టర్ కె విజయశ్రీనారెడ్డి, ఎం నరేందర్, ఎం నరసింహారావు, కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. యజమాన్యం విద్యా వార్షిక ప్రణాళిక బద్ధమైన నియమాల సరళి ఉపాధ్యాయ బృంద సమిష్టి మేధా సంపతి.. మొక్కవోని విద్యార్థుల సంకల్పం.. వారి కఠోర శ్రమ.. క్రమశిక్షణతో కూడిన అభ్యాసన సాధన.. ఎప్పటికప్పుడు ప్రభుత్వం చేపట్టిన నిర్ణయాలకు అనుగుణంగా ప్రణాళిక తగిన వ్యూహాలు మూల్యాంకనంలోని మార్పులు చోటు చేసుకున్న కూడా విద్యార్థులలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకునే విధంగా యాజమాన్యం విద్యార్థులను తీర్చిదిద్దిందని తెలిపారు.
విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



జయభేరి సినిమా
01-05-2025
గురువారం
jayabheridaily.com

# పాన్ ఇండియా లెవల్‌లో మోహన్‌లాల్ దృశ్యం3..!



మలయాళంలో 'దృశ్యం' ఫ్రాంఛైజీ ఓ సంచలనం. ఇప్పటివరకూ ఈ ఫ్రాంఛైజీలో రెండు సినిమాలొచ్చాయి. ఈ ఫ్రాంఛైజీ ఇతర భాషల్లోనూ రీమేక్ అయ్యి.. ప్రతి భాషలోనూ భారీ విజయాలను అందుకుంది. ఆ విధంగా దేశవ్యాప్తంగా 'దృశ్యం ఫ్రాంఛైజీ' ఓ సెన్సేషన్. ఏదేమైనా ఈ క్రెడిట్ పూర్తిగా మాతృకల దర్శకుడైన జీతూ జోసఫ్‌కే దక్కుతుంది. ప్రస్తుతం జీతూ 'దృశ్యం 3' తెరకెక్కించే పనిలో ఉన్నారు. ఈ సినిమా కూడా ఇతర భాషల్లో రీమేక్ అవ్వడం ఖాయం అని అందరూ అనుకుంటున్న తరుణంలో.. 'దృశ్యం 3'ని రీమేక్ చేయాలని చూస్తున్న ఇతర భాషలకు చెందిన మేకర్లందరి ఉత్సాహానికీ హీరో మోహన్‌లాల్ అడ్డుకట్ట వేశారు. మలయాళంలో రూపొందుతున్న 'దృశ్యం 3' ఈ దఫా పానిండియా స్థాయిలో విడుదల కానుంది. అన్ని భాషల్లోనూ ఇక హీరో మోహన్‌లాలే. దర్శకుడు జీతూ జోసఫ్పే. మలయాళంలో వందకోట్లు, హిందీలో రెండొందల కోట్లు, ఇతర భాషలన్నీ కలిసి ఓ రెండొందల కోట్లు.. ఇలా రమారమీ ఓ అయిదొందల కోట్లకు టార్గెట్ పెట్టారు హీరో మోహన్‌లాల్.



# మానసిక దివ్యాంగులే నా సినిమా హీరోలు!

అమీర్‌ఖాన్ స్వీయ దర్శకత్వంలో రూపొందించిన 'తారే జమీన్ పర్' (2007) చిత్రం స్ఫూర్తివంతమైన కథాంశంతో ప్రేక్షకుల్ని మెప్పించింది. బాల్యంలో తలెత్తే డిస్లెక్సియా (చదవడం, అభ్యాసం తాలూకు వైకల్యం) అనే మానసిక రుగ్మత గురించి ఈ సినిమాలో చర్చించారు. 'తారే జమీన్ పర్' బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడంతో పాటు దేశవ్యాప్తంగా అందరి ప్రశంసలందుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన 'సితారే జమీన్ పర్' జూన్ 20న విడుదలకు సిద్ధమవుతున్నది. ఆర్.ఎస్.ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అమీర్‌ఖాన్, జెనీలియా ప్రధాన పాత్రధారులు. స్పానిష్ చిత్రం 'ఛాంపియన్స్' ఆధారంగా తెరకెక్కించారు. మానసిక దివ్యాంగులతో కూడిన బాస్కెట్ బాల్ బృందం వరుసగా 12సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలవడమే ఈ చిత్ర ఇతివృత్తం. తాజా ఇంటర్వ్యూలో అమీర్‌ఖాన్ ఈ సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. విధివంచితుల జీవితాల్లో ఆశల్ని చిగురింపజేసేలా ఈ సినిమా ఉంటుందని తెలిపారు. 'ఇందులో మొత్తం పదిమంది హీరోలుంటారు. వారిలో కొందరు ఆటిజమ్ సమస్యతో, మరికొందరు వివిధ మానసిక వైకల్యాలతో బాధపడుతుంటారు. మానసిక దివ్యాంగులైన నటులతో పాటు వివిధ వైకల్యాలతో సతమతమవుతున్న వ్యక్తులు ఈ సినిమాలో నటించారు. వారి సహజమైన నటన హృదయాల్ని కదిలిస్తుంది' అని చెప్పారు.



# ఆమె గుడి కాదు..

బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడిప్పుడే వరుస ఆఫర్స్ అందుకుంటూ మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంటుంది. తెలుగు, హిందీ భాషలలో వరుసగా స్పెషల్ సాంగ్స్ చేస్తూ క్రేజ్ సంపాదించుకుంటుంది. ఈ క్రమంలోనే తన మాటలతో వివాదాల్లో చిక్కుకుంటుంది. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలపై అర్చకులు మండిపడుతున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. తన పేరు మీద ఓ ఆలయం ఉందని.. బద్రీనాథ్ కు ఎవరైనా వెళ్తే అక్కడ పక్కనే ఉన్న తన ఆలయాన్ని సందర్శించండి అంటూ ఊర్వశి రౌతేలా కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. నటి ఊర్వశీ అందరిని తప్పుదోవ పట్టిస్తున్నారని.. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఊర్వశీ మాట్లాడుతూ.. " ఉత్తరాఖండ్ లో నా పేరు మీద ఓ ఆలయం ఉంది. బద్రీనాథ్ కు ఎవరైనా వెళ్తే పక్కనే ఉన్న నా ఆలయాన్ని సందర్శించండి. ఢిల్లీ యూనివర్సిటీలోనూ నా ఫోటోకు పూలమాలలు వేసి నన్ను దండమమాయి అని పిలుస్తారు. ఈ విషయం తెలిసి నేను ఆశ్చర్యపోయాను. దీనిపై చాలా వార్త కథనాలు కూడా వచ్చాయి. మీరంతా వాటిని చదవచ్చు" అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలపై అక్కడి అర్చకులు సీరియస్ అయ్యారు. బద్రినాథ్ సమీపంలోని బామ్నిలో ఊర్వశీ పేరుతో ఆలయం ఉన్న మాట నిజమేనని.. కానీ ఆ గుడికి, నటికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.



# మోస్ట్ క్రేజీ హీరోయిన్..

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో తెగ ఆకట్టుకుంటుంది. చిన్నప్పుడే అవార్డులు అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు వరుస ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో ఇప్పుడిప్పుడే ఫాలోయింగ్ సంపాదించుకుంటున్న ఈ అమ్మడు మరెవరో కాదు.. నభా నటేష్. నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అందరి దృష్టిని ఆకర్షించింది. కానీ వరుస సినిమాలు చేసిన సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది. అదే సమయంలో పూరి డైరెక్షన్లో నటించింది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమా ఆఫర్ అందుకుంది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకున్నప్పటికీ ఆ తర్వాత మాత్రం వరుస ఫ్లాపులతో నెట్టుకొచ్చింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే ప్రమాదానికి గురయ్యింది. దీంతో కొన్నాళ్లపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తుంది. ఇటీవలే డార్లింగ్ మూవీతో అడియన్స్ ముందుకు వచ్చింది. కానీ ఆ మూవీ సైతం నిరాశపరిచింది. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు మూవీలో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ నెట్టింట నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు చీరకట్టులో ఉన్న ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.



# నిజమైన హంతకుడు ఎవరు?

నవీన్‌చంద్ర హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్లైండ్ స్పాట్'. రాకేష్‌వర్మ దర్శకుడు. మ్యాంగో మీడియా పతాకంపై రామకృష్ణ వీరపనేని నిర్మించారు. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఓ హత్య విషయంలో పోలీస్ పరిశోధన నేపథ్యంలో ట్రైలర్ ఉత్కంఠగా సాగింది. నిజమైన హంతకుడు ఎవరు? అనే ఉత్సుకతను పెంచింది. నవీన్‌చంద్ర మాట్లాడుతూ 'సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ఇది. స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది. ఇలాంటి పాత్ర చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది' అన్నారు. రోటీన్ మర్డర్ మిస్టరీ కథలకు భిన్నంగా ఈ సినిమాను తెరకెక్కించామని, ప్రేక్షకులకు ఆద్యంతం ఉత్కంఠకు గురిచేస్తుందని దర్శకుడు రాకేష్ తెలిపారు. రాశీసింగ్, అలీరెజా, రవివర్మ, గాయత్రి భార్గవి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శ్రీరామ్ మద్దూరి, రచనదర్శకత్వం: రాకేష్‌వర్మ.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com